


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL  ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి  ఆదివారం 29-05-2022  సంపుటి : 03  సంచిక : 250  పేజీలు : 4  వెల : రూ 3-00


# గాంధీ, పటేల్ బోధనలను అనుసరిస్తున్నా : మోదీ



గాంధీ నగర్ : తన ప్రభుత్వం మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ బోధనలను అనుసరిస్తూ దేశానికి సేవ చేసేందుకు నిజాయితీతో ప్రయత్నిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎనిమిదేళ్ల పాలనను పూర్తి చేసుకోబోతోందన్నారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ఆయన శనివారం పర్యటించారు. రాజ్‌కోట్‌లోని అట్కోట్‌లో శ్రీ కేడీ పర్వాడియా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని మోదీ శనివారం జాతికి అంకితం చేశారు. నేడు గుజరాత్ గడ్డపైకి వచ్చానని, గుజరాతీలందరికీ తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. మాతృభూమికి సేవ చేయడంలో ఏ అవకాశాన్నీ తాను వదిలిపెట్టలేదని చెప్పారు. సమాజం కోసం ఏ విధంగా జీవించాలో గుజరాతీలు తనకు నేర్చారన్నారు. గుజరాతీలు నేర్పిన విద్య, విలువల వల్ల తాను జన్మభూమికి సేవ చేసే ఏ అవకాశాన్నీ వదిలిపెట్టలేదన్నారు. కేంద్రంలో ఏర్పడిన బీజేపీ (ఃఏఖ) నేతృత్వంలోని ఎన్డీయే (ఔఆం) ప్రభుత్వం దేశ సేవలో ఎనిమిదేళ్ళు పూర్తి చేసుకుంటోందన్నారు. ఈ ఎనిమిదేళ్ళలో తాము పేదలకు సేవ చేయడం, వారి సంక్షేమం కోసం కృషి చేయడం, సుపరిపాలనను అందించడానికే ప్రాధాన్యమిచ్చామని చెప్పారు. 'అందరితో కలిసి, అందరి అభివృద్ధి, అందరి నమ్మకం, అందరి కృషి' అనే మంత్రాన్ని తాము అనుసరిస్తున్నామని చెప్పారు. దేశాభివృద్ధికి నూతన ప్రేరణను ఇచ్చామన్నారు. మహాత్మా గాంధీ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ కలలుగన్న భారత దేశాన్ని నిర్మించేందుకు ఈ ఎనిమిదేళ్ళలో నిజాయితీగా కృషి చేశామని చెప్పారు. పేదలు, దళితులు, బాధితులు, గిరిజనులు, మహిళలు సాధికారులను చేసే భారత దేశం కావాలని మహాత్మా గాంధీ కలలు కన్నారన్నారు. పారిశుద్ధ్యం, ఆరోగ్యం జీవన విధానంగా ఉన్న సమాజం కోసం కలలుగన్నారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు దేశీయ పరిష్కారాలు ఉండాలన్నారని తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి గురించి ప్రస్తావిస్తూ, పేదల కోసం ప్రభుత్వం ఉన్నట్లయితే, అది వారికి ఎలా సేవ చేస్తుందని ప్రశ్నిస్తూ, వారిని సాధికారులను చేయడానికి పని చేస్తుందన్నారు. నేడు యావత్తు దేశం దీనినే చూస్తోందన్నారు. వందేళ్ళలో అతి పెద్ద సంక్షోభం కోవిడ్ వచ్చిన సమయంలో కూడా యావత్తు దేశం దీనిని చూసిందన్నారు. ఈ మహమ్మారి ప్రారంభమైనపుడు పేదలకు ఆహారం, తాగునీరు సమస్యలుగా మారాయన్నారు. దీంతో తాము దేశంలోని ఆహార ధాన్యాల గోదాములను తెరిచామన్నారు. మోదీ శని, ఆదివారాల్లో గుజరాత్‌లో పర్యటిస్తారు. ఈ ఏడాది చివర్లో గుజరాత్ శాసన సభ ఎన్నికలు జరుగుతాయి.

# చంద్రబాబు రాముడు.. జగన్ రాక్షసుడు: నారా లోకేశ్



ఒంగోలు: వైఎస్సార్సీపీ అంటే యువజన శృంగార రౌడీ కాంగ్రెస్ పార్టీ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. మహానాడులో పాల్గొన్న ఆయన ఏపీ సీఎం జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు రాముడు అయితే జగన్ రాక్షసుడని ఎద్దేవా చేశారు. టీడీపీ స్థాపించిన 40 ఏళ్ల చరిత్రలో ఈ రోజుది ప్రత్యేకమైన స్థానమన్నారు. టీడీపీకి పునాదులు గట్టిగా ఉన్నాయని.. ఎవ్వరూ ఏం చేయలేరని వ్యాఖ్యానించారు. టీడీపీని ఏదో చేద్దామనుకున్న వాళ్లు గాల్లో కొట్టుకుపోయారని, టీడీపీ కార్యకర్తల శరీరం కోస్తే పసుపు రక్తం వస్తుందని చెప్పారు. టీడీపీ కార్యకర్తలను చంపే ముందు వైసీపీ నేతలు జై జగన్ అనమన్నా.. జై తెలుగుదేశం అనే కార్యకర్తలున్న పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. శవాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయం చేసే పార్టీ వైసీపీ అని నారా లోకేశ్ తీవ్రంగా విమర్శించారు.

# బాబు జీవితమంతా 420 పనులే.. ఫ్యాన్ గాలికి ఆ ఇద్దరూ విలవిల: మంత్రి రోజా

## వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గాలి దెబ్బకు చంద్రబాబు, లోకేష్ పిచ్చెక్కి తిరుగుతున్నారని..

తిరుపతి: ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన ఘనుడు చంద్రబాబు అని ఏపీ పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ మరణానికి కారణమైన వాళ్లే.. ఇప్పుడు ఫొటోకి దండం పెడుతున్నారని, మహానాడులో అయినా ఎన్టీఆర్‌కు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి అని మంత్రి రోజా డిమాండ్ చేశారు. మహానాడులో సీఎం జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడు చంద్రబాబు. కానీ, సీఎం జగన్ పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందజేస్తున్నారు. మా ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలూ లబ్ధి పొందుతున్నారు. 95 శాతం హామీలను సీఎం జగన్ అమలు చేశారు. అయితే మేనిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తీసేసిన ఘనుడు చంద్రబాబు అని ఆమె ఎద్దేశా చేశారు. ఫ్యాన్ గాలి(వైఎస్సార్‌సీపీని ఉద్దేశిస్తూ..) దెబ్బకు చంద్రబాబు, లోకేష్ పిచ్చెక్కి తిరుగుతున్నారని అన్నారు. మంచి చేశాం కాబట్టే.. ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తున్నాం అన్న మంత్రి రోజా.. అంబేద్కర్ పేరు పెట్టాలని టీడీపీ, జనసేన ఎందుకు డిమాండ్ చేశాయని ప్రశ్నించారు.

# అర్హత లేనివాళ్లు ప్రశ్నించినంత మాత్రాన వ్యతిరేకత కాదు: పేర్ని నాని

గన్నవరం: మహానాడు నిర్వహించే అర్హత తెదేపా అధినేత చంద్రబాబు కుటుంబానికి లేదని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.



మంత్రుల బస్సు యాత్ర మహానాడుకు పోటీకాదని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం 2024లోనే వైకాపా ఎన్నికలకు వెళ్తుందని స్పష్టం చేశారు. మంత్రులు చేపట్టిన బస్సు యాత్ర కృష్ణా జిల్లా గన్నవరం చేరుకుంది. ఈ నేపథ్యంలో అక్కడికి వచ్చిన పేర్నినాని మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ ఎన్నికల ముందు చేపట్టిన పాదయాత్రకు ప్రజలు ఎలా వచ్చేవారో బస్సుయాత్ర సందర్భంగా అలాగే వస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో సామాజిక న్యాయం మాటల్లోనే ఉండేదని.. చేతల్లో కనబడేది కాదని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే సామాజిక న్యాయం కార్యరూపం దాల్చిందని చెప్పారు. గడిచిన ఎన్నికల్లో 50 శాతం ఓట్లతో జగన్ గెలిచారని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు 60శాతానికి పైగా ఓట్లు వచ్చాయని చెప్పారు. మిగతా 40మంది వ్యతిరేకించారని.. అలాంటి వాళ్ల ఇంటికి వెళ్లినప్పుడు అర్హత లేకపోయినా ఫలానా పథకం రాలేదని ప్రశ్నిస్తున్నారు. అలా ప్రశ్నించినంత మాత్రాన అది వ్యతిరేకత కాదన్నారు. ఆర్థిక స్థితిగతుల వల్ల ఉద్యోగులు అడిగినంత పీఆర్సీని ఇవ్వలేకపోయినట్లు చెప్పారు. ఆశించిన మేర ఇవ్వలేకపోతున్నట్లు జగన్ నిజాయతీగా చెప్పారని పేర్నినాని తెలిపారు..

# తెలుగు జాతి వెలుగు, పౌరుషం నందమూరి తారక రామారావు

## టీడీపీ అధినేత చంద్రబాబు

అమరావతి మే 28 తెలుగు జాతి వెలుగు, పౌరుషం నందమూరి తారక రామారావు అని అన్నారు. ఆయన యుగ పురుషడని అన్ని రంగాల్లో ఆయనకు ఆయనే సాటి అని ప్రశంసించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఒంగోలులోని అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారుఅధికారం కోసం ఎన్టీఆర్ రాజకీయంలోకి రాలేదని తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం, పేద ప్రజల అండగా ఉండేందుకు వచ్చారనిఅన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం నేడు దేశానికే ఆహార భద్రత అయ్యిందని వెల్లడించారు. ఎన్టీఆర్ పరిపాలన దక్షుడు, సంస్కార వాది అని ప్రశంసించారు. సామాన్య కుటుంబంలో పుట్టిన వ్యక్తి అంచెలంచెలుగా ఎదిగారని పేర్కొన్నారు. ఒంగోలు జిల్లా టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని అన్నారు. టీడీపీ మహానాడుకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా ప్రజలు టీడీపీ వైపే ఉన్నారని తెలిపారు. మహానాడును చూసి జగన్‌తో సహా వైసీపీ నాయకులు గుండెలు పగిలేలా జనాలు తరలిరావాలని కోరారు. ఏపీలో తప్పుడు రాజకీయాలు చేసే వారిని ప్రజలు ఆమోదించరని అన్నారు. తప్పుడు రాజకీయాలను ప్రజలు ఆమోదించరని జగన్ తెలుసుకోవాలని సూచించారు.



# నిమ్మకూరులో సందడే సందడి..

## ఎన్టీఆర్ ఆశీస్సులు తెలుగు రాష్ట్రాలపై ఉంటాయన్న బాలయ్య
## ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బాలకృష్ణ
## వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పామర్రు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు శతజయంతి వేడుకల సందర్భంగా కృష్ణా జిల్లా నిమ్మకూరులో సందడి వాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో పాల్గొనేందుకు నిమ్మకూరు వచ్చిన ఎన్టీఆర్



తనయుడు, టీడీపీ శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ.. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బాలయ్య రాకతో నిమ్మకూరులో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశీస్సులు తెలుగు రాష్ట్రాలపై ఎప్పటికీ ఉంటాయన్నారు. తెలుగువారి గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగువాడిగానే పుట్టాలన్న ఆయనకు వందనాలని బాలకృష్ణ పేర్కొన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం నిలబెట్టేలా నేనున్నాను అని ముందుకు వచ్చారుశ్రామికులు, రైతులు, అన్నార్థుల కోసం టిడిపి స్థాపించారుసమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదించారుసామాన్యలను చట్ట సభల్లో కూర్చోబెట్టారుపౌరాణికం, నాటకాలు, సామాజిక అంశాలను స్పృశిస్తూ 300సినిమాల్లో ఎన్నో పాత్రలు పోషించారురెండు రూపాయల కు కిలో బియ్యం, పేదలకు ఇళ్లు ఇచ్చారుయన్టీఆర్ అనే మూడు అక్షరాలు వుంటే తనువు పులకిస్తుంది శత జయంతి ని అందరూ స్వచ్ఛందంగా జరుపుకుంటున్నారు నిమ్మకూరు చెరువు వద్ద 35 అడుగుల యన్టీఆర్ విగ్రహం ఏర్పాటు కు గ్రామస్తులు తీర్మానించారుబంధువులు, కుటుంబ సభ్యులు కలిసి ఈ విగ్రహం కడతారునేడు యువకులు రాజకీయాల్లోకి రావాలి... ఉత్సాహంతో పని చేయాలి

# ఏపీ సీఎం జగన్‌పై కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే ప్రశంసలు

## జిల్లాకు అంబేడ్కర్ పేరు పెట్టిన గొప్పవ్యక్తి

వరంగల్: ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన కోనసీమ జిల్లాకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరు పెట్టేందుకు నిర్ణయం తీసుకున్న ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గొప్ప వ్యక్తి అని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి రాందాస్ అథవాలే కొనియాడారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హనుమకొండలోని ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం జరిగిన 'దళిత బహుజన రాజ్యాధికార చైతన్య బహిరంగ సభ'లో ఆయన మాట్లాడారు.కొందరు దళిత, బహుజన వ్యతిరేకులు అంబేడ్కర్ పేరు వద్దని ఆందోళనలు చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ రోజు బాబాసాహెబ్ అంబేడ్కర్ మన మధ్యలో ఉంటే భారత ప్రధాని అయ్యేవారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం పురోగతి సాధిస్తోందని, దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం దక్కుతుందని అథవాలే తెలిపారు. సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేశారని మండిపడ్డారు.



# నా పాదయాత్రతో టీఆర్ఎస్‌కు చెమటలు పడుతున్నాయ్ : షర్మిల



హైదరాబాద్ : తన పాదయాత్రతో టీఆర్ఎస్(కు చెమటలు పడుతున్నాయని వైఎస్సాఆర్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల పేర్కొన్నారు. తెలంగాణలో ముందస్తు ఎన్నికలు ఉండవన్నారు. తన పాదయాత్ర తెలంగాణ) మొత్తం ఆరు నెలల పాటు కొనసాగుతుందన్నారు. సీఎం కేసీఆర్‌కు ముందస్తుకు వెళ్లే ధైర్యం లేదన్నారు. ప్రజల నుంచి తమకు బలమైన మద్దతు వస్తోందన్నారు. ప్రజల కోసమే తాను పాదయాత్ర చేస్తున్నానని వైఎస్సాఆర్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల పేర్కొన్నారు. నేడు లోటస్ పాండ్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. నడిచింది తానే అయినా.. నడిపించింది మాత్రం ప్రజలే అన్నారు. ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. వైఎస్సార్‌ని ప్రజలు మరిచిపోలేదన్నారు. షర్మిలను ఆదరిస్తున్నారంటే.. అది వైఎస్సారే కారణమన్నారు. రూ.860 కోట్ల రూపాయలు ఖీూ పార్టీ అకౌంట్‌లో ఉంటే.. ఆ పార్టీ నేతల అకౌంట్లో ఇంకా ఎన్ని ఉంటాయని ప్రశ్నించారు. ఖజానా ఖాళీ కావడం కేసీఆర్ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. పెట్టుబడులు వస్తే నిరుద్యోగ సమస్య ఎందుకు తీరడం లేదన్నారు. డబ్బులు ఉన్న వారికే రాజ్యసభ పదవులు ఇస్తున్నారని షర్మిల పేర్కొన్నారు.

# సంపాదకీయం

ఆదివారం 29-05-2022

## సూట్ కేసు పార్టీలపై వేటు దిశగా అడుగులు

మన దేశంలో రాజకీయ పార్టీలు, పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉంటాయి. అందులో చాలా వరకు పార్టీలు మఘలో పుట్టి పుబ్బలో మాయమై పోవడం జరుగుతంది. ముఖ్యంగా ఎన్నికల సమయలో కొత్త కొత్త పార్టీలు పుట్టుకు రావడం ఎన్నికల క్రతువు ముగియకముందే అంతర్ధానమై పోవడం కూడా జరుగుతుంది. అయితే, ఇలా పుట్టి అలా పోయే చాలా వరకు పార్టీలతో పెద్దగా ప్రమాదం ఉండదు. కానీ,సమాజంలో అంతో ఇంతో పలుకుబడి ఉండి, వ్యాపార ధోరణిలో రాజకీయ దుకాణాలు తెరిచే, పెద్దలతో ప్రజాస్వామ్యం పరిహాసం పాలవుతుందనే విమర్శలు చాలా కాలంగా చాలా చాలా వేదికల నుంచి వినిపిస్తూనే ఉన్నాయి. చివరకు కేంద్ర ఎన్నికల సంఘం, న్యాయస్థానాలు కూడా 'పుట్టగొడుగు' పార్టీల ముప్పును కట్టడి చెయవలసిన అవసరాన్ని గుర్తించాయి. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందని పార్టీలపై చర్యలు తీసుకునేందుకు సిద్దమైందని విశ్వసనీయ సమాచారం. దేశ వ్యాప్తంగా సుమారు 2100 వరకు ఉన్న గుర్తింపు పొందని పార్టీలో, ఎన్నికల సంఘం నిబంధనలను పాటించని పార్టీలపై చర్యలు ఉంటాయని కేంద్ర ఎన్నికల సంఘం హెచ్చరించింది. ఇందులో ప్రధానంగా సమాజంలో అంతో ఇంతో పలుకుబడి ఉన్న వ్యక్తులు, రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసి, ఆ పేరున పెద్ద ఎత్తున దేశ విదేశాల నుంచి విరాళాలు సేకరించడం, సేకరించిన విరాళాలను సొంత ఖాతాలో జమచేసుకోవడం జరుగుతోందనే ఆరోపణ తరచూ వినిపిస్తూనే ఉంటుంది. ఎవరి దాకానో ఎందుకు, అంత పెద్ద పేరున్న మెగాస్టార్ చిరంజీవి స్థాపించి మూసేసిన ప్రజారాజ్యం పార్టీ పై ఆ పార్టీలో కీలక బాధ్యతలు పోషించిన నాయకులే అలాంటి ఆరోపణలు చేశారు. సాధారణంగా రాజకీయ పార్టీలు సేకరించిన విరాళాలకు సంబందించిన సంబదించిన వివరాలను ఎన్నికల సంఘానికి తెలియ చేయవలసి ఉంటుంది. ఆలాగే, పార్టీ సభ్యత్వం, పార్టీ కార్యవర్గం, ఇతర వివరాలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి తెలియ చేయవలసి ఉంటుంది. అయితే, చాలా వరకు 'పుట్టగొడుగు' పార్టీలు ఈ నిబంధనలను ఉల్లంఘించిన నేపధ్యంలో, కేంద్ర ఎన్నికల సంఘం ముందుగా గుర్తింపు పొందని పార్టీలపై చర్యలకు సిద్దమైంది. ఇందులో, తెలుగు రాష్టాలకు చెందిన పవన్ కళ్యాణ్ పార్టీ జనసేన, కేఏ పాల్ పార్టీ ప్రజాశాంతి పార్టీ, తెలంగాణలో ప్రొఫెసర్ కోదండ రామ్ సారధ్యం వహిస్తున్న తెలంగాణ జన సమితి పార్టీలు ఉన్నాయి. ఇందులో కేఏ పాల్ సారధ్యంలోని ప్రజాశాంతి పార్టీపై ఎప్పటినుంచో ఎన్నో ఆరోపణలున్నాయి. నిజా నిజాలు ఎలా ఉన్నప్పటికీ, పాల్ నోరు తెరిస్తే వందలు వేలు కాదు, లక్షలు కోట్లు, లక్షల వేల కోట్ల గురించే మాట్లాడతారు. ప్రపంచః దేశాలలో తనకు ఎంతో పలుకుబడి ఉందని అంటారు. సో.. ఆయన దేశ విదేశాల నుంఛి, పెద్ద ఎత్తున విరాళాలు సేకరించే అవకాశం ఉందనే అనుమానాలున్నాయి. అలాగే, పవన్ కళ్యాణ్ విషయంలోనూ కొన్ని ఆరోపణలు అయితే లేక పోలేదు. సో .. కేంద్ర ఎన్నికలసంఘం పుట్టగొడుగు పార్టీలపై చర్యలు తీసుకుంటే అందులో తెలుగు పార్టీల పేర్లు ఉన్నా ఆశ్చర్య పోనవసరం లేదు. అయితే, కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లఘించిన పార్టీలపై ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అనే విషయంలో ఇంకా స్పష్టత లేక పోయినా, ఈ నిర్ణయం వెనక విదేశీ నిధులతో దేశంలో అరాచకాన్ని సృష్టించేందుకు కొన్ని శక్తులు, కొన్ని సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను కట్టిడిచేసే వ్యూహం ఉందని తెలుస్తోంది. నిజానికి, ఎన్జీవోలకు విదేశీ విరాళాలు అందకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని కఠిన చర్యలు తీసుకుంది. అయితే శతకోటి అనర్ధాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లుగా, ఇంత కాలం ఎన్జీవోలుగా చెలామణి అయిన సంస్థలు రాజకీయ దుకాణాలు తెరిచి విరాలు సేకరిస్తున్నాయనే అనుమానంతో కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందని రాజకీయ పార్టీల పై కన్నేసిందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే గతంలోనూ కేంద్ర ఎన్నికల సంఘం 2005 నుంచి 2015 వరకు ఒక్కసారి కూడా పోటీ చేయని పార్టీలను గుర్తించి వాటిని రద్దు చేసింది, అప్పుడు రద్దయిన పార్టీల్లో తెలుగు రాష్టాలకు చెందిన అన్నా టీడీపీ, ఎన్టీఆర్ టీడీపీ, జై తెలంగాణ వంటి 15 పార్టీలు ఉన్నాయి. ఈ పార్టీలు కాగితాల్లోనే తప్ప బయట ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలేదని, పైగా కొందరు వ్యక్తులు ఈ పార్టీల పేరుతో మనీ లాండరింగ్ కు పాల్పడుతున్నారని ఈసీ భావించి రద్దు చేసింది. అలా రద్దయిన పార్టీల ఆర్ధిక లావాదేవీలును ఐటీ శాఖ పరిశీలించి చర్యలు తీసుకుంది. ఎన్నికల సంఘం ఇప్పుడు కూడా అదే పద్దతిని పాటిస్తుందా లేక ఇంకా కఠిన చర్యలు తీసుకుంటుందా అనేది తేలవలసి వుంది. నిజానికి, విదేశీ విరాళాలు సేకరిస్తున్న పార్టీలో చిన్నా చితక పార్టీలే కాదు, దేశంలో క్రైస్తవ మత ప్రచారానికి ఊత మిస్తున్న వైసీపీ, వైఎస్సార్ టీపీ వంటి పార్టీలు కూడా ఉన్నాయని, వాటి మీద కూడా చర్యలు ఉండవచ్చని అంటున్నారు.

# ఏపీలో యాత్రల కాలం....

విజయవాడ, మే28, ఏపీపొలిటికల్ హీట్ ఒక్కసారిగా పెరిగిపోయింది. రెండు పార్టీలు. రెండు వేదికలు..కానీ లక్ష్యం మాత్రం ఒకటే. రైట్ రైట్ అంటూ వైసీపీ బస్సు బయల్దేరింది. నాలుగు రోజులు. శ్రీకాకుళంటు అనంతపురం. సై సై అంటూ సైకిల్ జోష్‌గా సాగుతోంది. ఒంగోలు వేదికగా రెండ్రోజుల పసుపు పండుగకి రెడీ అయింది. టైమ్.. టైమింగ్ అదిరిపోయాయి. అంతే ఒక్కసారిగా పొలిటికల్ హీట్ పీక్ స్టేజ్‌కు చేరింది. ఏపీలో రెండు ప్రధాన పార్టీలు? ఒకటి అధికార వైసీపీ. రెండు ప్రతిపక్ష తెలుగుదేశ. రెండు పార్టీలు బలంగా జనంలోకి వెళ్లాలని చూస్తున్నాయి. ఆ దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు 2024 దాకా గడువుంది. అంటే ఇంకా రెండేళ్ళ టైమ్ ఉంది. కానీ ఇప్పటి నుంచే ప్రజల్లో ఉండాలన్నది రెండు పార్టీల స్కెచ్. అందుకు తగ్గట్లుగానే వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికే గడపగడపకు వైసీపీ పేరుతో మమ్మరంగా పర్యటిస్తూ.. ప్రతి ఇంటిని పలకరిస్తున్నారు వైసీపీ ప్రజాప్రతినిధులు. ఈ మూడేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి.. సంక్షేమపథకాల్ని వివరిస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఏం చేసింది.? ఏం చేయబోతోంది అన్నది స్పష్టంగా చెబుతున్నారు. ఇప్పుడు బస్సుయాత్ర పేరుతో గతంలో ఎప్పుడూ లేనట్లుగా ఓ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టుంది వైసీపీ. జగన్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు జరిగిన సామాజిక న్యాయాన్ని ప్రజలకు వివరించడం ఈ బస్సు యాత్ర ముఖ్య ఉద్దేశం. శ్రీకాకుళం జిల్లాలో మొదలైన ఈ యాత్ర.. అనంతపురం వరకు అంటే ఉమ్మడి 13 జిల్లాలను కవర్ చేసేలా సాగుతుంది. రాష్ట్ర కేబినెట్‌లోని 17 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన మంత్రులు ఈ బస్ యాత్రలో పాల్గొంటున్నారు. పదవుల్లో మహిళలకు ప్రాధాన్యత.. సామాజిక న్యాయం, స్థానిక సంస్థల నుంచి రాజ్యసభ వరకు రాజకీయ పదవులు.. ఆయా వర్గాలకు జరిగిన, చేసిన న్యాయాన్ని ప్రజలకు వివరిస్తారు. బస్సు యాత్ర వెనుక వైసీపీ వ్యూహం క్లియర్‌గా కనిపిస్తోంది. ఇప్పటి నుంచే ఎలక్షన్ ప్లానింగ్ షురూ చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ఇంకా రెండేళ్లు టైమ్ ఉంది కదా అని లైట్ తీసుకోవడం లేదు అధికార పార్టీ. ఆ ఛాన్స్ తీసుకోవడం లేదు. ఆ దిశగా పార్టీ శ్రేణులు, మంత్రులకు ఇప్పటికే స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు సీఎం జగన్. అందుకే 2022లోనే 2024 టార్గెట్‌గా పని మొదలుపెట్టేశారు. ఇక టీడీపీ విషయానికి వస్తే ఆ పార్టీకి వచ్చే రెండేళ్లు చాలా కీలకం. ఈ మధ్యే 40 ఏళ్ల నవయవ్వనంలో అడుగుపెట్టిన తెలుగుదేశం పార్టీ .. అదే జోష్‌ను కంటిన్యూ చేయాలని చూస్తోంది. మహానాడుని చాలా గ్రాండ్‌గా నిర్వహించడం ? పలుకీలక తీర్మానాలు చేయడం ద్వారా? జనానికి స్పష్టమైన సంకేతాలు ఇవ్వాలన్నది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. మంగళగిరి నుంచి ఒంగోలు మహానాడు వేదికకు భారీ ర్యాలీ చేపట్టింది టీడీపీ. పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేందుకు. 2024 టార్గెట్‌గా పలు కీలక తీర్మానాలు చేసేందుకు? మహానాడుని వేదిక చేసుకోనుంది తెలుగుదేశం. మహానాడు తో పాటే ఎన్టీయార్ శతజయంతి వేడుకలు టీడీపీకి పొలిటికల్‌గా చాలా ఇంపార్టెంట్. మే 28వ తేదీన ఎన్టీఆర్ శతజయంతి. ఆ రోజు నుంచి 2023 మే 28 వరకు 365 రోజులపాటు శత పురుషుని శత జయంతి వేడుకలు నేల నలుచెరగులా జరుపుతామని నందమూరి బాలకృష్ణ ఇప్పటికే ప్రకటించారు. మునుపెన్నడూ జరగని రీతిలో దేశ, విదేశాల్లో అత్యంత ఘనంగా ఈ ఈవెంట్‌ను ప్లాన్ చేస్తున్నారు. అధికార పార్టీ చేపట్టిన గడపగడపకు వైసీపీ కావచ్చు. సామాజిక న్యాయభేరి మోగిస్తూ సాగుతున్న బస్సుయాత్ర కావచ్చు?రెండూ పొలిటికల్ ప్లానింగ్‌లో భాగంగా జరుగుతున్నవే. ఇటు టీడీపీ మహానాడు, ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు రాజకీయంగా అత్యంత ప్రధాన్యం ఉన్న ఈవెంట్స్. మొత్తానికి ఇప్పుడు ఏపీ రాజకీయం మంచి కాక మీదుంది. ఎలక్షన్ మూడ్ చాలా చాలా స్పష్టంగా కనిపిస్తోంది. జనరల్‌గా ప్రతిపక్ష పార్టీలు పాదయాత్రలు, బస్సు యాత్రల పేరుతో జనంలోకి వెళ్తుంటాయి. కానీ ఇక్కడ అధికార వైసీపీ సామాజిక న్యాయభేరి పేరుతో, సరికొత్త వ్యూహంతో సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అది కూడా తెలుగుదేశం మహానాడుకు ఒకరోజు ముందు స్టార్ట్ చేసింది..! మహానాడు ముగిసిన తర్వాత యాత్ర ఎండ్ అయ్యేలా ప్లాన్ చేసింది. అంటే మహానాడు కొనసాగిన రెండ్రోజుల్లో వైసీసీ బస్ యాత్ర కూడా ప్రచార మాధ్యమాలలో పెద్ద ఎత్తున ప్రచారం కానున్నది. అలా జరగాలన్నదే వైసీసీ అధినేత అభిమతమని తెలుస్తోంది. ఈ సామాజిక న్యాయభేరి ద్వారా ఇవ్వదలుచుకున్న సందేశం ఏంటి? చెప్పదల్చుకున్న విషయం ఏంటి? ఈ అంశాలు ఆసక్తిరేపుతున్నాయి. పాలిటిక్స్‌లో కులాలకున్న ప్రాధాన్యం గురించి ప్రత్యేకంగా చెప్పేపనే లేదు. అందుకే రాజకీయమంతా సామాజిక న్యాయం చుట్టూనే తిరుగుతుంటుంది. ఎన్నికల్లో టికెట్లు ఇవ్వడం నుంచి మొదలు పెడితే.. గెలిచిన తర్వాత దక్కే కేబినెట్ బెర్తులు, నామినేటెడ్ పోస్టులు అన్నింటిలోనూ ఈ లెక్కలు, ఈక్వేషన్స్ పక్కాగా ఉంటాయి. స్పష్టంగా కనిపిస్తాయి. తెలుగుదేశం కావచ్చు.. వైసీపీ కావచ్చు..ఆ మాటకొస్తే పొలిటికల్ పార్టీలన్నీ ఫాలోఅయ్యే ఫార్ములానే ఇది. సోషల్ ఇంజినీరింగ్ మాదిరిగానే ఇప్పుడు ఏపీలో పొలిటికల్ ఇంజినీరింగ్ జరుగుతోంది. ఏపీలో ఓబీసీ లు అతిపెద్ద ఓటు బ్యాంకు. గెలుపోటములను డిసైడ్ చేసే ఫ్యాక్టర్. వారి దీవెనలు ఎవరికి లభిస్తే వాళ్లే అధికారపీఠంపై కూర్చొంటారు. 2014, 2019 ఎన్నికల్లో ఈ విషయం రుజువైంది కూడా ! అందుకే ఇప్పుడు ఆ బడుగు, బలహీన వర్గాలను ఆకట్టుకునేందుకు పార్టీలు తాపత్రయ పడుతున్నాయి..! ఇప్పుడు వైసీపీ శ్రీకారం చుట్టున సామాజిక న్యాయభేరి బస్సు యాత్ర కూడా ఈ ఆలోచనలో భాగమే. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అన్న నినాదంలోంచి పుట్టుకొచ్చింది తెలుగుదేశం పార్టీ. సహజంగానే అప్పటి నుంచి బీసీలు ఆ పార్టీకి అండగా నిలుస్తూ వచ్చారు. ఇప్పుడు ఇందులో మ్యాగ్జిమమ్ ఓటు బ్యాంకును తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తోంది వైసీపీ. అఫ్‌కోర్స్ 2019లో ఓబీసీలు జగన్ వెంట నిలవడం వల్లే ఆ రేంజ్‌లో వన్‌సైడ్ విక్టరీ సాధ్యమైంది. వైసీపీ 151 సీట్లను గెలుచుకోగలిగింది. అయితే ఈ ఓటుబ్యాంకు నిలుపుకోవడం.. మళ్లీ ఆయా వర్గాల ఓట్లు పొందడం ఇప్పుడు వైసీపీ ముందున్న అతి పెద్ద ఛాలెంజ్. మొన్న జరిగిన కేబినెట్ పునర్వ్యవస్థీకరణలోనూ జగన్ ఫాలో అయిన సూత్రం సామాజిక న్యాయమే. తొలి కేబినెట్‌లో మొత్తం 25 మందిలో 14 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల, మైనార్టీలకు పదవులు ఇచ్చారు. అంటే 56 శాతం. ఐదు డిప్యూటీ సీఎం పదవుల్లో నాలుగు ఓబీసీలకే కేటాయించారు. ఇక ప్రస్తుత కేబినెట్‌లో ఈ సంఖ్య మరింత పెంచారు.

## లోకేష్ కామెంట్స్ తో కలకలం



ఒంగోలు, మే 28, తెలుగు వారి ఆత్మగౌరవానికి నిలువెత్తు సంతకం తెలుగుదేశం పార్టీ అనేవారు స్వర్గీయ నందమూరి తారక రామారావు. ఢిల్లీ వీధుల్లో తెలుగువారి కీర్తిపతాకను సగర్వంగా ఎగురవేసిన తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం తీవ్ వత్తిడిలో వుంది. 40 ఏళ్ళ పండుగను గర్వంగా జరుపుకుంటున్నామని చెబుతున్నా. భవిష్యత్ సవాళ్ళు టీడీపీ నేతల్ని కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీ రెండురోజుల మహానాడు జరుగుతోంది.రాబోయే కాలం అంతా టీడీపీ నేతలకు పరీక్షా కాలమే అని చెప్పాలి. టీడీపీలో సంస్థాగతంగా సంచలన మార్పులు రాబోతున్నాయా? మీడియాతో చిట్ చాట్ సందర్భంగా లోకేష్ ఏం చెప్పారు? ఆయనిచ్చిన సంకేతాలేంటి? ఇప్పుడివే అంశాలు టీడీపీ నేతల్ని ఆలోచనలో పడేస్తున్నాయి. వరుసగా మూడు సార్లు ఓడిన వారికి నో టిక్కెట్స్ అంటున్నారు. చాలా కాలం క్రితమే చంద్రబాబు పొలిట్ బ్యూరోలో ఈ విషయాన్ని చెప్పేశారంటున్నారు లోకేష్.పార్టీ పదవుల్లో ఇకపై 2+1 సిద్దాంతం అమలుకు ప్రయత్నం జరుగుతోంది. రెండు సార్లు వరుసగా ఒకే పదవి చేపడితే

ఆ తర్వాత పర్యాయం పదవి బ్రేక్ తీసుకోవాల్సిందే. జాతీయ ప్రధాన కార్యదర్శిగా వచ్చేసారి నేను బ్రేక్ తీసుకుంటాను. ఒకే వ్యక్తి ఏళ్ల తరబడి పార్టీ పదవుల్లో ఉంటే.. కొత్త రక్తం ఎలా వస్తుంది..?అంటున్నారు యువనేత, మాజీ మంత్రి లోకేష్.ఇది నా బలమైన కోరిక.. పార్టీలో ఇప్పటికే ప్రతిపాదించా. పార్టీలో దీనిపై చర్చ జరుగుతోంది.ఎన్నికల షెడ్యూల్ వచ్చిన వెంటనే అభ్యర్ధుల ప్రకటన ఉంటుంది.ఈలోగా కొంత మంది అభ్యర్ధులకు క్లారిటీ ఇచ్చేస్తాం.30 నియోజకవర్గాల్లో నేతలు ఇప్పటికీ లైనులోకి రావడం లేదు.పని చేయని నేతలకు.. ఇన్ఛార్జులకు అవకాశాలుండవు. వచ్చే ఎన్నికల్లో డబ్బు ప్రభావం ఉండదని భావిస్తున్నా.కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్ధులు తిరిగి దండం పెడితే చాలు గెలిచిపోయే పరిస్థితి ఉందన్నారు లోకేష్.పార్టీ అధికారంలోకి రాగానే కీలక మార్పులు తెస్తాం. మంత్రులు పార్టీకి రిపోర్ట్ చేసే వ్యవస్థని ఏర్పాటు చేస్తాం. వివిధ శాఖలకు చెందిన మంత్రులు.. పార్టీ సంబంధిత అనుబంధ విభాగాలతో చర్చించి నిర్ణయాలు తీసుకునేలా చూస్తాం.పార్టీకి.. ప్రభుత్వానికి గ్యాప్ తగ్గించేందుకే ఈ ప్రయత్నం చేస్తామంటున్నారు లోకేష్. నలభై ఏళ్ళ తర్వాత రెట్టించిన ఉత్సాహంతో పరిణతి చెందిన విధానాలను అనుసరించాలని అధిష్టానం భావిస్తే పార్టీకి పూర్వ వైభవం గ్యారంటీ అంటున్నారు టీడీపీ నేతలు.

## మెగా ఫ్యాన్స్ భేటీపై పొలిటికల్ సర్కిళ్లలో చర్చ

విజయవాడ, మే 28, బెజవాడలో ఇటీవల మెగా అభిమానులు నిర్వహించిన సమావేశం ఇది. ఒకప్పుడు ఫ్యాన్స్ మీటింగ్ అంటే.. చిరంజీవి చేపట్టే సేవా కార్యక్రమాలు.. సినిమాల చుట్టూ చర్చ జరిగేది. విజయవాడ సమావేశం మాత్రం పూర్తిగా రాజకీయ అజెండా చుట్టూ తిరిగింది. జనసేనాని పవన్ కల్యాణ్ కేంద్రంగా జరిగిన ప్రసంగాలు.. ప్రస్తుతం పొలిటికల్ సర్కిళ్లలో చర్చగా మారాయి. పవన్ కల్యాణ్‌ను సీఎంగా చూడాలని.. అందుకోసం పనిచేయాలని మెగా అభిమానులు తేల్చేశారు. అయితే ఇది వాళ్లకు వాళ్లుగా చేసిన కామెంటా లేక ఎవరైనా అనిపించారా అన్నది ఆసక్తిగా రేపుతోంది.పూర్తిస్థాయిలో జనసేన పొలిటికల్ కార్యక్రమాలు మొదలుపెట్టిన తర్వాత మెగా ఫ్యాన్స్ తొలిసారిగా ఆయన్ను సీఎం చేయడమే లక్ష్యం అని ప్రకటించారు. పవన్ కల్యాణే సీఎం అని గట్టిగా నినదించారు. 2019 ఎన్నికల్లో చేదు ఫలితాలు రావడంతో డీలా పడింది కేడర్. మెగా ఫ్యాన్స్ వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే రెడీ అవుతున్నారు. అయితే ఏపీలో రాజకీయ పరిణామాలు వేగంగా మారడంతో జనసేనాని స్వరంలోనూ కొంత మార్పు వచ్చింది. బీజేపీతో పొత్తు పెట్టుకున్న జనసేన.. తాజా పొలిటికల్ డెవలప్‌మెంట్స్‌పై వైఖరి మార్చుకున్నట్టు పవన్ కామెంట్స్ ద్వారా తెలుస్తోంది. వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా పవన్ పావులు కదుపుతున్నట్టు అర్థం అవుతోంది. జనసేన ఆవిర్భావ సభలో ఆ మేరకు క్లారిటీ ఇచ్చేశారు పవన్. వైసీపీ వ్యతిరేక ఓటును చీల్చనివ్వబోనని.. ఈ విషయంలో బీజేపీ రోడ్ మ్యాప్ కోసం ఎదురు చూస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇంకోవైపు జనసేనతో పొత్తుకోసం టీడీపీ ఆశగా ఎదురు చూస్తోంది. రెండు పార్టీల మధ్య మాటలు కలుస్తున్నాయి కానీ ఇంకా చేతులు కలిసేల అడుగులు పడలేదు.మధ్య తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించిన చంద్రబాబు టీడీపీ త్యాగాలకు సిద్ధంగా ఉందని చెప్పారు. సమాజం కోసం అంతా కలవాల్సి ఉందని చెప్పుకొచ్చారు. దీంతో త్యాగాలకు సిద్ధం అంటే ఏంటో స్పష్టం చేయకున్నా.. రకరకాల విశ్లేషణలు వస్తున్నాయి. కానీ రెండు పక్షాల నుంచి ఆ కామెంట్స్‌పై స్పష్టత రాలేదు. టీడీపీ, జనసేన కలవకుండా వైసీపీ కూడా పొలిటికల్ బ్యాటింగ్ మొదలు పెట్టింది. అవకాశం చిక్కితే టీడీపీ కంటే జనసేననే ఎక్కువగా టార్గెట్ చేస్తున్నారు వైసీపీ నేతలు. టీడీపీ, జనసేన పొత్తు కుదరకుండా చేయడం.. లేదంటే ఒకవేళ కలిసినా ఆ పొత్తు పండకుండా వైసీపీ చాలా ఎత్తుగడలు వేస్తోంది. అసలు పొత్తంటూ కుదిరితే దానికి ఎలాంటి షరతులు ఉంటాయో ఎవరికీ తెలియదు. సీనియర్‌గా చంద్రబాబే సీఎం అభ్యర్థి అనేది టీడీపీ శ్రేణులు సహజంగానే భావిస్తాయి. మరి పవన్ సంగతి ఏంటన్నది పొత్తుల చర్చలు మొదలైతేకానీ తెలియదు. కానీ.. మెగా ఫ్యాన్స్ మాత్రం పవన్ సీఎం అంటూ నినాదాలు మొదలుపెట్టేశారు. ఇది టీడీపీకి సిగ్నల్ ఇవ్వడానికేనా? అనే చర్చ ఉంది. అయితే పవన్ కల్యాణ్‌ను సీఎంగా చూడాలని అభిమానులు చెప్పడం వెనక ఎవరైనా ఉన్నారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.విజయవాడలో మెగా ఫ్యాన్స్ వ్యక్తం చేసిన అభిప్రాయాలపై జనసేన కానీ.. జనసేనాని పవన్ కల్యాణ్ కానీ స్పందించలేదు. ఈ విషయంలో పవన్ కల్యాణ్‌ది మౌనమా? వ్యూహమా అన్నది అంతుచిక్కడం లేదు. ఒకవేళ పొత్తులు పట్టాలెక్కాక పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదు. కొత్త పొత్తుల దిశగా బీజేపీని పవన్ కల్యాణ్ ఒప్పిస్తారా.. లేక కమలనాధులు నొప్పించారని బయటకొచ్చేస్తారో స్పష్టత లేదు. మరి.. అభిమానుల మాటల వెనక కోరస్ ఎవరో.. ఏంటో కాలమే చెప్పాలి

## రోజా నగరిలో ఇంటి పోరు

తిరుపతి, మే 28,చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గం ఎప్పుడూ పొలిటికల్ హీట్‌తో.. గ్రూపు రాజకీయాలతో రచ్చరచ్చగా ఉంటుంది. నిత్యం ఏదో ఒక రగడ ఇక్కడ కామన్. ఇలాంటి క్రమంలో రాజకీయాల్లో ఒకరు ఒక అడుగు ముందుకు వేస్తే.. మనం పది అడుగు వేయలనే ఆలోచనలో టీడీపీ ఇంఛార్జ్ గాలి భాను ప్రకాష్ వ్యూహం మార్చారట. మొన్నటిదాకా సైలెంట్‌గా చక్రం తిప్పిన ఆయన.. రోజాకు మంత్రి పదవి వచ్చాక ప్లాన్ బీ అమలులోకి తెచ్చారట. జిల్లా టీడీపీ నేతలంతా సైలెంట్ మోడ్‌లో ఉంటే.. భాను ప్రకాష్ మాత్రం యాక్టివ్ మోడ్‌లోకి వచ్చేశారని తెలుగు తమ్ముళ్లు కూడా ఫుల్ హ్యాపీగా ఉన్నారట. గత ఎన్నికల్లో రెండువేల ఓట్ల తేడాతో భానుప్రకాష్ ఓడిపోయారు. వచ్చే ఎన్నికల్లో మాత్రం నగరిలో పసుపు జెండా ఎగరేస్తామని ఆయన ధీమాగా చెబుతున్నారటప్రస్తుతం నగరిలో మంత్రి రోజా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. అదే సమయంలో టీడీపీ నేత భాను ప్రకాష్ సైతం బాదుడే బాదుడు అని టూర్ చేస్తున్నారు. నగరిలో 50 వేలకు పైగా ఉండే పవర్ లూమ్ కార్మికులు విద్యుత్ ఛార్జీల పెంపుపై ఆందోళన చేస్తున్నారు. వారికి టీడీపీ మద్దతు ఇవ్వడంతో అది రాజకీయంగా కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటున్నారట. సరిగ్గా ఇదే టైమ్‌లో వైసీపీలో రోజా వ్యతిరేకవర్గం భానుప్రకాష్‌తో టచ్‌లోకి వెళ్లిందనే ప్రచారం కలకలం రేపుతోంది.మంత్రి పదవి రాగానే తన వ్యతిరేకవర్గానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు రోజా.

## అరకులో మూడు కాలాలు



విశాఖపట్టణం, మే 28,వేసవి వచ్చిందంటే చాలు ఎండలు మండిపోతుంటాయ్..! ఇంట్లో ఉంటే ఉక్క పోత.. బయటకు వెళ్తే మాడుపగిలే ఎండలు. దీంతో ఇక.. కాస్త చల్లదనం కలిగే ప్రాంతాల వైపు వెళుతుంటారు పర్యాటకులు. జమ్మూకాశ్మీర్.. సిమ్లా.. డార్జిలింగ్.. ఊటి. ఎందుకంటే.. ఎక్కడ ఎండలు మండుతున్నా.. ఆయా ప్రాంతాల్లోనే కాస్త శీతల పరిస్థితులు ఉంటాయి. దీంతో ఎంతో మంది ప్రత్యేకంగా టూర్లకు ప్లాన్లు వేసుకునే వెళుతుంటారు. కానీ ఈసారి తెలుగు ప్రజలు.. ఆంధ్ర ఊటీ వైపు దృష్టిసారించారు. ఎందుకంటే ఈ వేసవిలో కాస్త భిన్నంగా అరకులో వాతావరణం కనిపిస్తోంది. తెల్లవారుజామున నిప్పులు కురిసే భానుడు బదులు? దట్టమైన పొగ మంచు కురుస్తోంది.అనగానే ఎత్తైన కొండలు.. ఆ కొండలపై నుంచి జాలువారే జలపాతాలు.. దట్టమైన అడవి.. ప్రకృతి సోయగాలు. ఇలా అడుగడుగునా అద్భుత ప్రకృతి సుందర దృశ్యాలే..! ఇవన్నీ వర్షాకాలం, శీతాకాలంలో ఈ ప్రకృతి దృశ్యాలు కనువిందు చేస్తుంటాయి. దట్టమైన పొగ మంచు కురుస్తూ ఉంటుంది. కొండలమధ్య మేఘాలు కమ్ముకుని సుందరంగా కనిపిస్తుంటాయి. అందుకే శీతాకాలం సీజన్‌లో పర్యాటకుల సంఖ్య అమాంతంగా పెరిగిపోతుంది. కానీ ఈసారి మాత్రం మండువేసవిలోనూ అదే స్థాయిలో పర్యాటకులు వస్తున్నారు. భిన్నమైన వాతావరణంలో అందరితో కలిసి ఎంజాయ్ చేస్తున్నారు.మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో.. ఆంధ్రా ఊటీ అరకులో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ప్రతి ఏటా వేసవిలో ఎండలు మండిపోతూ ఉక్కిరి బిక్కిరి చేస్తుంటాయి. కానీ ఈసారి ఈ ఎండలు ఉంటున్నాయి,.. కాకపోతే మధ్యాహ్నమే..! తెల్లవారుజాము నుంచి ఉదయం వరకు దట్టమైన పొగ మంచు కమ్ముకుని కనిపిస్తోంది. కొండల్లో, లోయల్లో పొగమంచు అలముకొని ఉంటుంది. మధ్యాహ్నం కాస్త ఎండ కలిగినా.. సాయంత్రం అవగానే వాతావరణం ఒక్కసారిగా మారిపోతుంది. మేఘాలు కమ్ముకుని విపరీతమైన వర్షం కురుస్తోంది. ఒకే రోజులో పొగమంచు, ఎండ, వర్షం.. ఇలా భిన్నమైన వాతావరణం గత కొద్ది రోజులుగా అరకులో కనిపిస్తోంది. దీంతో ఆహ్లాద కరమైన వాతావరణంలో తిరుగుతూ ఎంజాయ్ చేస్తున్నారు పర్యాటకులు. విచిత్రమైన వాతావరణ పరిస్థితులు ఆ నోటా ఈ నోటా పాకడంతో అరకుకు పర్యాటకులు క్యూ కడుతున్నారు

## స్పీకర్ కామెంట్స్ పై చర్చోపచర్చలు

ఒంగోలు, మే 28, స్పీకర్ పదవికి ఒక గౌరవం ఉంటుంది. ఆ పదవిలో ఉన్న వారు రాజకీయాలు మాట్లాడరు. తాము గెలిచి వచ్చిన పార్టీ కార్యక్రమాలలో పాల్గొనరు. బాధ్యత గలిగిన రాజ్యాంగ పదవుల్లో ఉన్న ఎవరైనా పాటించాల్సిన నైతికత ఇది. అలాంటి బాధ్యత కలిగిన రాజ్యంగ పదవిలో ఉన్న తమ్మినేని ఆ గౌరవానికి తగరని తన వ్యాఖ్యలతో నిరూపించుకున్నారు.తెలుగుదేశం మహానాడుపై అనుచిత వ్యాఖ్యలతో బరితెగించి స్పీకర్ పదవికి మాయని మచ్చ తీసుకొచ్చారు. మహానాడును వల్లకాడనీ, చచ్చిపోయిన పార్టీకి దహన సంస్కారాలు చేస్తున్నారనీ సంస్కార హీనమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ సర్కార్ పై పెల్లుబుకుతున్న వ్యతిరేకతతో వైసీపీ నేతలలో గుబులు పెరుగుతోంది. ఫ్రస్ట్రేషన్ తో ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. బాలినేని సభ్య సమాజం వినడానికి కూడా ఇష్టపడని పదజాలంతో దేశం నేతలను దూషించడం ఇందులో భాగంగానే చూడాలి. అదే ఫస్ట్రేషన్ తో స్పీకర్ పదవికే తలవంపులు తెచ్చేలా తమ్మినేని వ్యాఖ్యలు చేశారు. గడప,గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసిపి మంత్రులు,ఎమ్మెల్యేలకు నిరసన సెగ తగిలింది. మా గడపకు రావద్దంటూ జనం మొహంమీదే చెప్పేశారు.మూడేళ్ళుగా ఏం చేశారు?ఎందుకొచ్చారు అంటూ ప్రజలు ఎక్కడికక్కడ నిలదీశారు.

# 17 నుంచి ఎల్ ఎల్ బి పరీక్షలు

కడప యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని న్యాయవిద్యా కళాశాలల్లో మూడేళ్ల, ఐదేళ్ల ఎల్.ఎల్.బి కోర్సులు చదువుతున్న విద్యార్థులకు జూన్ 17వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ ఎన్. ఈశ్వర్ రెడ్డి తెలిపారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మునగల సూర్యకళావతి, రిజిస్ట్రార్ ఆచార్య డి.విజయరాఘవ ప్రసాద్ ల సూచనల మేరకు మూడేళ్ల లాకోర్సు చదివే 5వ సెమిస్టర్ పరీక్షలు 17 నుంచి , 3 వ సెమిస్టర్ పరీక్షలు 18 నుంచి మొదలవుతాయని వివరించారు. ఎల్.ఎల్.బీ అయిదేళ్ల కోర్సుకు సంబంధించి 3,9 సెమిస్టర్ ల వారికి 17వ తేదీ నుండి, 5,7 సెమిస్టర్ విద్యార్థులకు 18వ తేదీ నుంచి పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు యోగి వేమన విశ్వవిద్యాలయంలోని అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయంలో జరుగుతాయని వివరించారు. పూర్తి టైం టేబుల్ విద్యార్థులు చదువుతున్న కళాశాల నుంచి గాని, వైవీయు వెబ్సైట్ నుండి గాని పొందవచ్చుని డా.ఎన్.ఈశ్వరరెడ్డి తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం. 9 మందికి తీవ్ర గాయాలు

శ్రీకాకుళం పలాస మండలం నెమలినారాయణపురం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక ఆటోను కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఎనిమిది మంది ప్రయాణికులతో పాటు ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న 1033 హైవే అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పలాస ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానంతరం ఆపకుండా అతివేగంగా వెళ్లిపోయిన కారును పోలీసులు కంచిలి సమీపంలో పట్టుకున్నారు.

# బద్వేలులో ఘనంగా తారక రాముని శతజయంతి వేడుకలు

బద్వేలు బద్వేల్ లో శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయి పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ ఉత్సవాలు గతంలో కంటే భారీగా నిర్వహించారు ఇచ్చారు స్థానిక నెల్లూరు రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహానికి పెద్ద ఎత్తున పూల దండలు వేసి ఘన నివాళులు అర్పించారు ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఎన్టీ రామారావు 40 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆయన ఆశయాలు కొనసాగిస్తామని వారు అన్నారు తెలుగుదేశం పార్టీ బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రం పా టి వెంగళరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ గ్రామీణ అధ్యక్షుడు టీవీఎస్ గోపవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మామిడి సుధాకర్ రెడ్డి పార్టీ నాయకులు నరసింహ నాయుడు మిత్తి కాయల రమణ దానం ప్రభాకర్ ఓబయ్య తదితరులు పాల్గొన్నారు

# విశాఖలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

విశాఖపట్నం తెలుగు ప్రజలకు ఆరాద్యదైవం,పరిపాలన అందించడంలో పేదలకు అండగా నిలిచిన,విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు విశాఖ సాగరతీరంలో ఘనంగా జరిగాయి.ఆర్కెబీచ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలతో పలువురు ఘనంగా నివాళి అర్పించారు.మండలాలను ఏర్పాటు చేసి... ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు చేర్చిన చరిత్ర ఎన్టీఆర్ కు దక్కిందని అన్నారు.పాలనలో తిరుగులేని సంస్కరణలు చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ నని గుర్తు చేసుకున్నారు. మండలాలు ఎన్టీఆర్ ఆలోచనలో పుట్టుకొచ్చి ప్రభుత్వ పాలనను గ్రామీణ స్థాయిలోను అందుతున్నా యని,మండల, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ల ఎన్నికల్లో తొలిసారి రిజర్వేష న్లను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని అన్నారు.పటేల్ పట్వా రీ వ్యవస్థ రద్దుతో సంచలనం పేదలకు 2కే కిలో బియ్యం,పక్కా ఇళ్లు ప్రారంభం కూడా ఎన్టీఆర్ హయాంలోనే జరిగాయని అన్నారు.

# ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్



హైదరాబాద్ తెదేపా వ్యవస్థాపకుడు, దివంగత సీఎం నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా హైదరాబాద్లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద వేడుకలు నిర్వహిస్తున్నారు.ఈ తెల్లవారుజామునే ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకున్న జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్రామ్లు నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ సమాధి వద్దకు వచ్చిన ఇద్దరు సోదరులు పుష్పగుచ్ఛాలు ఉంచి తాతను స్మరించుకున్నారు. మరోవైపు ఎన్టీఆర్ జయంతి వేళ ఆయన అభిమానులు, తెదేపా కార్యకర్తలు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది కి గాయాలు

పలాస శ్రీకాకుళం జిల్లా పలాస మండలం నెమలి నారాయణపురం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆటోను కారు ఢీకొన్న ఘటనలో ఆటోలో ఉన్న ఎనిమిది మంది ప్రయాణికులతో పాటు ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న 1033 హైవే అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పలాస ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానంతరం ఆపకుండా అతివేగంగా వెళ్లిపోయిన కారును కంచిలి సమీపంలో పోలీసులు పట్టుకున్నారు.

# నారా లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే ఆనం కూతురు కైవల్యా రెడ్డి



## -ఆత్మకూరు స్థానాన్ని కోరినట్లు సమాచారం

నెల్లూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి కూతురు కైవల్యా రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా లోకేష్ ను ఒంగోలులో మర్యాదపూర్వకంగా కలిశారు. తమ కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో జరగనున్న ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు అవకాశం కోరినట్లు తెలుస్తుంది. కైవల్యారెడ్డి టిడిపిలో చేరికతో ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి కొంత పట్టు వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే ఆనం రామనారాయణ రెడ్డికి ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రత్యేక వర్గం ఉందన్న విషయం అందరికి తెలిసిందే. అయితే ఈ క్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా కైవల్యారెడ్డికి అవకాశం ఇచ్చేందుకు టీడీపీ అధిష్టానం కూడా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు ఇప్పటికే సమాచారం చేరినట్లు విశ్వసనీయ సమాచారం. ఒకవైపు వైకాపా అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డి గత రెండు రోజులుగా ప్రచారం చేస్తూ తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి తన విజయానికి సహకారం అందించాలని నియోజకవర్గంలోని మండల ,గ్రామ స్థాయి నాయకులతో చర్చలు జరుపుతూ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా పలు స్థానిక పార్టీల నుండి అభ్యర్థులు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో టీడీపీ అభ్యర్థిగా ఆత్మకూరు స్థానాన్ని కైవల్యారెడ్డి త్వరగా ఈ విషయమై ఖచ్చితమైన నిర్ణయాన్ని ఇంకా టిడిపి బయలు పరచలేదు. కైవల్య రెడ్డి నేడో ,రేపో టిడిపి తీర్థం పుచ్చుకునే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.

# వరుస విదేశీ టూర్లతో రాహుల్




న్యూఢిల్లీ, మే 28, (న్యూస్ పల్స్)కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడున్నారు? అంటే, కాంగ్రెస్ అధికార ప్రతినిధులు కూడా సమాధానం చెప్పలేని పరిస్థితి గతంలో చూశాం, ఇప్పుడు చూస్తున్నాం, దేశంలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న సమయంలోనూ రాహుల్ గాంధీ, ఉన్నట్లుండి విదేశీ పర్యటనలకు వెళ్లి పోవడం ఇతరుల సంగతి ఎలా ఉన్నా కాంగ్రెస్ అధికార ప్రతినిధులకు కొంత ఇబ్బందికరంగానే ఉందనేది కాదనలేని నిజం. నిజానికి, రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలు చాలావరకు వ్యక్తిగత పర్యటనలే అయినా, రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలకు వెళ్ళిన ప్రతిసారీ, ఆయన ఎక్కడికి వెళ్లారు, ఎందుకు వెళ్ళారు ప్రశ్నలు తలెత్తుతూనే ఉన్నాయి. మీడియా అడిగే ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వలేని ఇబ్బందికర పరిస్థితులను కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు పేస్ చేస్తూనే ఉన్నారు. అది ప్రత్యక్షంగా కనిపిస్తూనే వుంది. మొన్నటికి మొన్న, కాంగ్రెస్ పార్టీ పునర్జీవనానికి సంబంధించి, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్, ప్రిపేర్ చేసిన 'రివైవల్ ప్లాన్' పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పై పార్టీ సీనియర్ నాయకులతో చర్చలు జరుగతున్న సమయంలో రాహుల్ గాంధీ అర్ధాంతరంగా విదేశీ పర్యటనకు వెళ్ళారు. అలా వెళ్ళిన ఆయన చివరకు, నేపాల్' రాజధాని ఖాట్మండూ నైట్ క్లబ్'లో కనిపించారు. అదికూడా, నేపాల్ లోని చైనా అంబాసడర్' గా అనుమానిస్తున్న చైనా అమ్మాయితో కలిసి కనిపించారు. ఆ వీడియోను, బీజేపీ సోషల్ మీడియా సెల్ వైరల్ చేసింది. అయితే ఆయన మిత్రుని వివాహానికి వెళ్ళారని, అది కూడా తప్పేనా, అని కాంగ్రెస్ రాహుల్ గాంధీ పర్యటనను సమర్ధించుకుంది. అయితే, ఆ మిత్రుడు మయన్మార్ లో నేపాల్ రాయబారిగా పని చేసిన, 'భీమ్ ఉదాస్ కుమార్తె కావడం మరో వావడానికి తెరతీసింది. భారత వ్యతిరేకిగా ముద్రపడిన ఉదాస్ కుమార్తె వివాహానికి రాహుల్ హాజరు కావడం కూడా వివాదంగా మారింది.అలాగే గతంలోనూ కాంగ్రెస్ పార్టీ స్థాపక దినోత్సవానికి ఒక రోజు ముందు రాహుల్ గంది విదేశాలకు వెళ్ళడం, నిన్నమొన్నటి యూపీ, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు అదే విధంగా ఆయన విదేశీ పర్యటనలో ఉండి పోవడం, పార్లమెంట్ సమావేశాలకు ముందు ఏకంగా నెలరోజుల పాటు దేశంలో కనిపించక పోవడం ఇలా అనేక సందర్భాలలో రాహుల్ గాంధీ విదేశీ' పర్యటనలు వివాదస్పదం అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అవిర్భావ వేడుకల్లో రాహుల్ గాంధీ ఎందుకు పాల్గొనలేదన్న ప్రశ్న ఎదురు కావడంలో ప్రియాంక కూడా కొంత ఇబ్బంది పడ్డారు. సమాధానం చెప్పకుండానే వెళ్లి పోయారు. అప్పట్లో ఆ వీడియో కూడా వైరల్ అయింది. అదలా ఉంటే, రాహుల గాంధీ బ్రిటన్ పర్యటనపై తాజాగా వివాదం చెలరేగుతోంది. లండన్కు బయలుదేరే ముందు భారత్ ప్రభుత్వం నుంచి ఆయన 'పొలిటికల్ క్లియరెన్స్' తీసుకోలేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. విదేశాల్లో పర్యటన చేసే క్రమంలో ప్రతి పార్లమెంట్ సభ్యుడు తప్పనిసరిగా ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉన్నప్పటికీ రాహుల్ గాంధీ మాత్రం అది పొందలేదని చెబుతున్నాయి. దీనిపై స్పందించిన కాంగ్రెస్.. ప్రైవేటు కార్యక్రమాలకు ఆ అవసరం లేదని వాదిస్తోంది.పార్లమెంట్ సభ్యుడు ఎవరైనా ఏదైనా విదేశీ పర్యటన చేసే సమయంలో భారత విదేశీ వ్యవహారాలశాఖ నుంచి పొలిటికల్ క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. విదేశాల నుంచి ఎంపీలకు వచ్చే ఆహ్వానం కూడా భారత విదేశాంగశాఖ ద్వారానే రావాలి. విదేశీ కార్యక్రమాల్లో పాల్గొనాలనుకునే వారు అందుకు సంబంధించిన వివరాలతో మూడు వారాల ముందే విదేశాంగశాఖ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలి. కానీ, రాహుల్ గాంధీ మాత్రం అలా చేయలేదు.' అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. కొన్ని సందర్భాల్లో ఆహ్వానం నేరుగా అందినట్లయితే.. ఆ విషయాన్ని విదేశాంగ మంత్రిత్వశాఖకు తెలియజేసి పొలిటికల్ క్లియరెన్స్ పొందాలని చెబుతున్నాయి.కాగా, లండన్ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ పొలిటికల్ క్లియరెన్స్ తీసుకోలేదని మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ.. పార్లమెంట్ సభ్యులకు అటువంటి క్లియరెన్స్ అవసరం లేదని పేర్కొంది. 'అధికారిక బృందం ఐతే తప్ప ప్రధాని నుంచి గానీ, ప్రభుత్వం నుంచి గానీ ఎంపీలు పొలిటికల్ క్లియరెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదు. టీవీ ఛానళ్లకు పీఎంఓ చేసిన వాట్సాప్ మెసేజ్లను గుడ్డిగా నమ్మెద్దు' అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్దీప్ సూర్జేవాలా పేర్కొన్నారు. అయితే, విదేశాంగ శాఖ, విడుదల చేసిన లేఖ, విదేశాంగ శాఖ నుంచి పొలిటికల్ క్లియరెన్స్తో పాటుగా, కేంద్ర హోమ్ శాఖ నుంచి ఎఫ్సీఆర్ఏ పర్మిషన్ తప్పని సరని పేర్కొంటోంది. అంతేకాదు, విదేశీ పర్యటనలకు వెళ్ళే లోక్ సభ సభ్యులు, ఎందుకు వెళుతున్నారు, ఎక్కడ ఉంటారు, వంటి పూర్తి వివరాలను లోక్ సభ స్పీకర్ కార్యాలయానికి తెలియ చేయాలని, అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అంతే కాదు, రాహుల్ గాంధీ ఏ కార్యక్రంలో అయితే పాల్గొన్నారో, అదే కార్యక్రమాలో పాల్గొనేందుకు లండన్ వెళ్ళిన ఆర్'జేడీ రాజ్యసభ సభ్యుడు మనోజ్ ఝా, పొలిటికల్ క్లియరెన్స్'తో సహా అన్ని అనుమతులు తీసుకున్నారని, అధికార వర్గాలు తెలియ చేస్తున్నాయి. అదలా ఉంటే, బ్రిటన్ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయాన్ విదేశీ గడ్డపై చేస్తున్న వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించడంతో పాటుగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. దీంతో విదేశీ గడ్డపై భారత్ పరువు తీస్తున్నారని రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు విరుచుకుపడుతున్నారు. మరోవంక రాహుల్ గాంధీ, కేంబ్రిడ్జి యూనివర్సిటీలో చేసిన ప్రసంగంలో, ఇండియన్ ఫారిన్ సర్వీస్ ( ఐఎఫ్ఎస్ ) అధికారులకు' అహంకారం అధికమని చేసిన వ్యాఖ్యలు వివాదాస్పద మయ్యాయి. ఆ తర్వాత, జమ్మూ కశ్మీర్' భారతదేశంలో అంతర్భాగం కాదని, వాదించే బ్రిటన్ లేబర్ పార్టీ నేత, జెరెమీ కార్బ్యాన్' తో రాహుల్ గాంధీ ప్రత్యేకంగా సమావేశం కావడంపై కూడావివాదం చెలరేగింది.

# టీడీపీలోకి వైసిపి నేత ఆనం రామ నారాయణరెడ్డి కుమార్తె కైవల్యా రెడ్డి?

నెల్లూరు మే 28 నెల్లూరు జిల్లాలో అధికార వైసీపీకి పెద్ద షాక్ తగిలింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నారా లోకేష్ తో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే ఆనం రామ నారాయణరెడ్డి కుమార్తె కైవల్యా రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. నెల్లూరు జిల్లాలో రాజకీయంగా పట్టు ఉన్న కుటుంబాల్లో ఆనం కుటుంబం ఒకటి. ప్రస్తుతం ఆనం రామనారాయణరెడ్డి వెంకటగిరి నుంచి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేగా ఉన్నారు.గతంలో అంటే 1985లో ఆనం రామనారాయణ రెడ్డి తెలుగుదేశం ఎమ్మెల్యేగా రాపూరు అసెంబ్లీ నుంచి గెలిచి ఎన్టీ రామారావు మంత్రివర్గంలో వివిధ శాఖలకు మంత్రిగా కూడా ఉన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆనం రామనారాయణరెడ్డి రాపూరు నుంచే 1999 2004ల్లో రెండుసార్లు అసెంబ్లీకి ఎంపికయ్యారు.వైఎస్ రాజశేఖరరెడ్డి కొణిజేటి రోశయ్య కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గాల్లో వివిధ శాఖలకు మంత్రిగా పనిచేశారు. తర్వాత ఆంధ్రప్రదేశ్ విభజన జరిగాక ఆయన తెలుగుదేశంలో చేరారు. మళ్లీ 2018లో వైఎస్సార్సీపీలో చేరి వెంకటగిరి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లో రాపూరు నియోజకవర్గం పునర్విభజనలో రద్దు కావడంతో ఆత్మకూరు నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.ఇప్పుడు తాజాగా ఆనం రామనారాయణ రెడ్డి కూతురు కైవల్యా రెడ్డి నారా లోకేష్ తో భేటీ కావడంతో ఆమె టీడీపీలో చేరతారని తెలుస్తోంది. ఆత్మకూరు నియోజకవర్గం నుంచి వచ్చే నెలల జరగనున్న ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని చెబుతున్నారు.ఒకవేళ టీడీపీ ఉప ఎన్నికలో పోటీ చేయకుంటే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆత్మకూరు నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయడం ఖాయమని తెలుస్తోంది. అందులోనూ గతంలో అంటే 2009లో కైవల్యా రెడ్డి తండ్రి ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు.దీంతో ఆత్మకూరులో కూడా ఆనం కుటుంబానికి పట్టు ఉంది. పెద్ద ఎత్తున అనుచరులు బలగం ఉంది. దీంతో కైవల్యా రెడ్డి ఆత్మకూరు సీటుపై కన్నేశారని సమాచారం. మరోవైపు ఆనం రామనారాయణరెడ్డి వైఎస్సార్సీపీలో ఏదో ఉన్నానంటే ఉన్నా అన్నట్టు ఉన్నారు. ఆ పార్టీలో పెద్దగా ఆయన మాటకు విలువ లేదనే బాధలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తన కుమార్తెను ఆనం రామనారాయణరెడ్డే టీడీపీలో చేర్చుతున్నారని సమాచారం.

# జమ్ముకశ్మీర్‌లో వెంటనే 370 ఆర్టికల్‌ను పునరుద్ధరించాలి

## పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

ఇస్లామాబాద్ మే 28 ఆసియాలో శాంతియుత పరిస్థితులు ఉండాలంటే అది ఇండియా తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అన్నారు. కశ్మీర్‌లో పూర్వపు స్థితిని నెలకొల్పాలని భారత్‌కు పిలుపునిచ్చారు. షెహబాబ్.. దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించారు. అందులో కశ్మీర్ ప్రస్తావన తీసుకొచ్చారు. జమ్ముకశ్మీర్‌లో వెంటనే 370 ఆర్టికల్‌ను పునరుద్ధరించాలని భారత్‌కు సూచించారు.ఆసియాలో సుస్థిర శాంతి కోసం, 2019, ఆగస్టు 5 నాటి ఏకపక్ష, చట్టవిరుద్ధమైన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడం భారతదేశ బాధ్యత. దీనిద్వారానే కశ్మీర్ సమస్య చర్చలతో పరిష్కారమవుతుందని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలు బాధపడాలని మనం ఎందుకు కోరుకుంటాం.. ఐక్యరాజ్యసమితి తీర్మానాలు, కాశ్మీరీల అంచనాలకు అనుగుణంగా సమస్యను పరిష్కరిద్దామని సూచించారు. దీనిద్వారా సరిహద్దుకు ఇరువైపులా పేదరికాన్ని అంతం చేయగలుగుతామని చెప్పారు.

# ఎన్జీవోల నిరసన

విశాఖపట్నం . విశాఖలో ఏపీఎన్జీవో నేతలు నిరసనకు దిగారు.భోజన విరామ సమయంలో ఏపీఎన్జీవో నేతలు, ఉద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించారు.అపరిష్కృతంగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ వ్యతిరేక విదానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.గత 22 ఏళ్లుగా కాంట్రాక్టు పద్దతిలో కొనసాగుతున్న వారిని తక్షణమే రెగ్యులైజేషన్ చెయ్యాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో తమ మ్యానిపెస్టులో ఉన్న అంశాలను అమలు చెయ్యడం లేదని,ఇప్పటికైనా రెగ్యులైజేషన్ చెయ్యలని ఏపీఎన్జీవో నేత ఈశ్వర్ డిమాండ్ చేశారు.

# ఆదివాసీల పెళ్లి వేడుకలో పోలీస్ బలగాల సందడి

సుక్మా ఓ పెళ్లి వేడుకలో భాగంగా గ్రామస్థులతో కలిసి జవాన్లు చేసిన సంప్రదాయ నృత్యం సామాజిక మాధ్యమాల్లో అందరిని ఆకట్టుకుంటోంది.. చత్తీస్-ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా మిన్పా గ్రామంలో ఆదివాసీ తెగకు చెందిన ఓ వివాహ వేడుక సందర్భంగా గ్రామస్తులు బంధువులు తమ సాంప్రదాయ నృత్యం నృత్యం చేశారు. కోబ్రా 206 బెటాలియన్ సిబ్బంది కూడా వీరితో కలిసి సాంప్రదాయ నృత్యం చేస్తూ పెళ్లి వేడుకలో సందడి చేశారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన ఈ వీడియోను చూసి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా వీడియోను ట్వీట్ చేశారు.

# ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆరోగ్యంగా తిరిగి రావాలి

నెల్లూరు నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని శ్రీ శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవాలయ ధర్మకర్తల చైర్మన్ రావూ శ్రీనివాసరావు ఆర్ ఎస్ ఆర్)వేడుకున్నారు. స్థానిక అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులతో కలసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామీణ నియోజక వర్గ అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం ప్రజలతో మమేకమై కృషి చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరుతున్నాయి లేదా అనే విషయమై స్వయంగా మీ ఇంటికి మీ ఎమ్మెల్యే పేరుతో గ్రామీణ నియోజకవర్గం ప్రాంతంలోని పలు ప్రాంతాలను సందర్శించారని చెప్పారు . ఈ క్రమంలో అలుపెరగక విశ్రాంతి లేకుండా గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారని ఈ క్రమంలో నెల్లూరు అపోలో ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్సలు తీసుకోవడం జరిగిందన్నారు . స్థానిక వైద్యుల సలహాల మేరకు చెన్నై నగరంలోని అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నెల్లూరు గ్రామీణ నియోజక వర్గ ప్రజల ఆరాధ్య దైవం ప్రజాసంక్షేమకులు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సింహపురి గడ్డకు రావాలని అమ్మవారికి తమ వినతిని వినిపించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో 108 కొబ్బరికాయలు శ్రీ శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండల సభ్యులు స్థానిక వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రో డీజల్ ధరలు పన్నులు తగ్గించాలి

కడప కేంద్ర ప్రభుత్వం లీటర్ పెట్రోలు ధర రూ.9.5, లీటర్ డీజిల్ రూ.7 వరకు తగ్గించింది×పెట్రో డీజల్ ధరల పన్నులు తగ్గించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వ పథకాల కమిటీ రాష్ట్ర కన్వీనర్ సింగారెడ్డి రామచంద్రారెడ్డి డిమాండ్రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలపై పన్నుల భారం తగ్గించండి.ఏపీ కంటే కర్ణాటక రాష్ట్రంలో పెట్రోల్ ధరలు ?10 తక్కువగా ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం వాట్ పెట్రోలుపై 31 శాతం, డీజల్ పై 22.25 శాతం,అదనపు వాట్ లీటర్ పెట్రోలు పై రూ..4 రోడ్ సెస్ లీటర్ పెట్రోలు డీజల్ పై రూ..1 ప్రజలపై పన్ను వసూలు చేస్తుందిపలు రాష్ట్రాలు పెట్రో ఉత్పత్తులపై పన్నులను 6తగ్గించాయి.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెట్రో డీజల్ ధరలను పొరుగు రాష్ట్రాల స్థాయికి తగ్గించాలినిత్యవసర వస్తువులు, వంటనూనెలధరలుఆకాశాన్నంటుతున్నాయి.ఏపీలో విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు, ఆస్తి, చెత్త పన్నులను విపరీతంగా పెంచారు.అధిక ధరలు, పన్నులభారాలనువ్యతిరేకిస్తున్నామన్నారుమీకు చిత్తశుద్ధి ఉంటే అధిక ధరలను అరికట్టి, పన్నుల భారాలను విరమించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారుకేంద్ర ప్రభుత్వం వినియోగదారులపై పన్నుల భారం తగ్గించింది ఆదిశగా లీటర్ పెట్రోలు ధర రూ.9.5, లీటర్ డీజిల్ రూ.7 వరకు తగ్గించిందిపెరుగుతున్న పెట్రో భారాన్ని తగ్గించారని పేర్కొన్నారు. లీటర్ పెట్రోలుపై రూ.8, లీటర్ డీజిల్‌పై రూ.6 సెంట్రల్ ఎక్సైజ్ సుంకం తగ్గించిందిదీంతో లీటర్ పెట్రోలు ధర రూ.9.5, లీటర్ డీజిల్ రూ.7 వరకు తగ్గిందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెట్రో,డీజల్ వినియోగదారులపై పన్ను తగ్గించాలని డిమాండ్ చేశారు

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరం




**లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు, వైద్యులపై చట్ట ప్రకారం శిక్షార్హులు**

**లింగ వివక్షత పై అవగాహన కల్పించాలి -: కర్నూలు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు**

కర్నూలు , మే ,28 :- గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని,లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు, వైద్యులపై చట్ట ప్రకారం శిక్షార్హులు అని కర్నూలు జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ఖఅ ఉ ఖఔఆ చట్టం అమలుకు సంబంధించి డిస్ట్రిక్ట్ మల్టీ మెంబర్ అప్రాప్రియెట్ కమిటీ సమావేశంతో పాటు లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు, ఎసిబి కోర్టు జడ్జి, మహిళా కోర్టు ఇంచార్జి మెజిస్ట్రేట్ బి.సునీత, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి బి.రామ గిడ్డయ్య, దిశ పోలీస్ స్టేషన్ సిఐ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు×ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురూ సమానమే అని, స్త్రీ పురుషుల మధ్య వివక్ష ఉండకూడదని తెలిపారు. . స్కానింగ్ సెంటర్లకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతిని దుర్వినియోగం చేయరాదని, చట్ట ప్రకారం నడుచుకొని, సమాజ హితానికి కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు.. వైద్యాధికారులు స్కానింగ్ సెంటర్లను తరచూ తనిఖీ చేయాలన్నారు.లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యలు, గర్భస్రావాలు జరగకుండా ఆపాలని, ఈ అంశంలో చట్టంలో పొందుపరచిన నియమాలను గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు.ఆడ పిల్ల వద్దంటూ.. కుటుంబంలో ఎవరైనా వేధింపులకు గురి చేస్తున్నట్లు సంపూర్ణ ఆధారాలతో పిసి పీఎన్డిటీ కమిటీకి తెలియ జేయవచ్చన్నారు. "లింగ వివక్ష" జరుగుతోందని, బాధితురాలు కానీ, కుటుంబ సభ్యులు కానీ, ఇతరులు కానీ.. తగు ఆధారాలతో తమ దృష్టికి తీసుకురావాలని తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు..లింగ వివక్షతపై వ్యతిరేకిస్తూ, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేసే వారికి పిసి పీఎన్డిటీ కమిటీ అండగా వుంటుందన్నారు.అధికారులు, ఎన్జీవోలు, ప్రజలు అందరినీ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎసిబి కోర్టు జడ్జి బి.సునీత మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లు, వైద్యులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని, చట్ట ప్రకారం వ్యవహరించాలని ఆదేశించారు..

# ప్రతి కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి.......

**ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారానికి హామీ ఇందిరానగర్ లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీబాట...**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఇందిరానగర్ లో ప్రజా సమస్యలపై బస్తీ బాట లో భాగంగా కాలనీలో సమస్యల గురించి ప్రజలను ఆరా తీశారు గచ్చిబౌలి కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి గారు. అనంతరం కాలనీ లో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ గారికి ఇందిరానగర్ కాలనీ వాసులు తీసుకువచ్చారు.ఇందులో భాగంగా కాలనీ లో మంచి నీళు ,, సీసీ రోడ్డులు,పనితీరుపై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడుతూ కాలనీలో అదనంగా మంచి నీటి పైపు లైను నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలనీ వాసులకు స్వచ్ఛమైన మంజీరా నీటిని అందించాలనే లక్ష్యంతో నూతనంగా పైపు లైనుల ఏర్పాటు చేయాలి అన్ని హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులని కోరారు. మెయింటెనెన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని ప్రాంతాల్లో మెరుగైన మంచినీటి సౌకర్యం కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు. గచ్చిబౌలి డివిజన్ లోని ప్రతీ కాలనీ, బస్తీల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతీ మాటను నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని త్వరగా పరిష్కరించాలని కోరారు. ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని స్థానికులకు హామీ ఇచ్చారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు. కార్పొరేటర్ గంగాధర్



రెడ్డి గారు స్పందిస్తూ ఇప్పటికే నిధులు కేటాయించారు వీలైనంత త్వరగా నిర్మాణం పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎండబ్ల్యుఎస్ మేనేజర్ నరేందర్ రెడ్డి గారు, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ గారు, గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్,తిరుపతి గారు,సీనియర్ నాయకులు రంగస్వామి,మురగ, చిన్న నరేందర్, ఇందిరా నగర్ కాలనీ వాసులు , నంకంవార్, రావుంలు, నరనిం ఎా, శివకంవార్, యాదయ్య,రవీందర్,మహీందర్,అననూయు,భాయ్గమ్మ,స్వరూప, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# సీపీఎం కార్యకర్త ఖలీల్ అహ్మద్ మృతి



కర్నూలు మే 28-: సీపీఎం పార్టీ ముఖ్యమైన కార్యకర్త, పార్టీ అభిమాని ఖలీల్ అహ్మద్ శనివారం రోజు తెల్లవారుజామున 4.40 నిమిషాలకు మృతి చెందాడు. ఆయన మృతికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సంతాపాన్ని తెలియజేస్తుందని వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు .

**సానుభూతిని వ్యక్తం చేసిన సిపిఎం నేతలు**

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి , కర్నూలు జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ తెలిపారు. ఖలీల్ అహ్మద్ 1994 లో సిపిఎం పార్టీకి పరిచయమైన తర్వాత నుండి చనిపోయే వరకు సిపిఎం పార్టీ వెంట నిలబడ్డాడు. మధ్యలో అనేక రకాల ఎన్నికలు వచ్చిన సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు తన పైన అనేక రకాల ఒత్తిడి తీసుకొని వచ్చినా సిపిఎం పార్టీ వెంటనే నిలబడ్డాడు. అలాగే కర్నూలు జిల్లాలో ఆవాజ్ ఏర్పడినప్పటి నుండి క్రియాశీలంగా పనిచేశాడు. మైనార్టీలకు సంబంధించి ఏచిన్న సమస్య వచ్చిన నాయకుల దృష్టికి తీసుకుని వచ్చి వాటిని కచ్చితంగా పరిష్కారం అయ్యేదాకా వత్తిడి చేసేవాడు. సిపిఎం పార్టీ నిర్వహించిన ఏ సభల్లో కూడా వదలకుండా తన అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా హాజరయ్యేవాడు. సిపిఎం పార్టీ అంటే సిపిఎం పార్టీ నాయకులు అంటే అమితమైన ప్రేమ అభిమానాలు చూపే వ్యక్తియని , ఒక మంచి వ్యక్తిని , మంచి కార్యకర్తను సిపిఎం పార్టీ కోల్పోయిందని కే ప్రభాకర్ రెడ్డి , గౌస్ దేశాయ్ తెలిపారు. శనివారం ఉదయమే సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, నగర కార్యదర్శి రాజశేఖర్, అవాజ్ నగర కార్యదర్శి పి. ఇక్బాల్ హుస్సేన్, సిపిఎం పార్టీ నాయకులు షరీఫ్, అబ్దుల్లా తదితరులు ఖలీల్ అహ్మద్ భౌతిక గాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

# మత్స్యకారుల హక్కులు కాలరాస్తే సహించం...

**మత్స్యకార జెఏసి కన్వీనర్ లాయర్ శ్రీనివాసులు**

(కర్నూలు)వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వత సాంప్రదాయ మత్స్యకారులకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు ఇవ్వక పోగ సాంప్రదాయంగ వస్తున్న సాంప్రదాయ మత్స్యకారుల హక్కులు వైసిపి ప్రభుత్వం హరిస్తుందని ఆయన అవెదన వ్యక్తం చెశారు ఈ మెరకు నగరంలోని పాత బస్టాండులో మత్స్యకారుల సంఘం కార్యలయంలో ముఖ్యనాయకుల సమావెశం నిర్వహించారు... అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల పొట్టగొట్టే 217 జిఓ పై ఇంత వరకు రాష్ట ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వత రాష్టంలోని సాంప్రదాయ మత్స్యకారులు అభద్రత బావంతొ జీవితాలు వెల్లదీస్తున్నరని..అలాగే వెట నిషేద సమయంలో ఇచ్చే మత్స్యకార భరోసా రాయలసీమ జిల్లాలోని మత్స్యకారులకు వర్తింపజేయక పోవటం మత్స్యకారులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని సాంప్రదాయ మత్స్యకార కులానికి చెందిన సీదిరి అప్పలరాజు గారికి మత్స్యశాఖ మంత్రిగ నియమించి

మావెల్లతో మాకండ్లే పోడుస్తున్నరని ఓ పక్క మాహక్కులు కాలరాస్తునే సామజిక చైతన్య బేరి నిర్వహించటం సమంజసం కాదని మత్స్యకారుల సమస్యలపై కర్నూలు నగరంలోని సిక్యాంపు లో జరుగు సామాజిక చైతన్య బెరిలో ×వైసిపి మంత్రులు ప్రజాప్రతినిదులతో పాటు మత్స్యశాఖ మంత్రి డా..సీదిరి అప్పలరాజు స్పష్టత ఇవ్వలని ఆయన కోరారు.... అనంతరం ఏపి గంగపుత్ర సంఘం కన్వనర్ పండ్ల రామస్వామి మాట్లాడుతూ రాష్టంలో దాదాపుగ ఇరవై లక్షల మంది బెస్తలు ఉంటే రాష్ట స్థాయి చెర్మెన్ పదవులు గాని, ఏమ్మేల్సీ గాని ,ఏమ్మెల్యే గాని, ఏంపి గాని ,పదవులు ఇవ్వలేదని గతంలో జగన్మోహరేడ్డి గారు పాదయాత్రలో బాగంగ చట్టసభల్లో ప్రవేశం లేని కులలకు ఏమ్మేల్సీ రాష్ట స్థాయి నామినేటేడ్ పదవులు కేటాయిస్తామన్న వైసిపి పేద్దలు ముఖ్యంమంత్రి అయిన తర్వత బెస్తలకు పార్టి పదవుల్లో కాని నామినేటేడ్ పదవుల్లో కాని చట్టసభల్లో కాని దాదాపుగ ఇరవై లక్షల మంది జనాభా కల్గిన బెస్తలకు ఏంత వరకు న్యాయం చేశారో ×సామాజిక న్యాయ బేరి చేసే మంత్రులు ప్రజాప్రతినిదులు స్పష్టం చేయాలని రాష్టంలోని బెస్తల ఓట్లు కావాలా? వద్దా? అన్నది స్పష్టం చేయాలని లేకుంటే ప్రజాప్రతినిదులను ఏక్కడికక్కడ నిలదీస్తామన్నారు....ఈ కార్యక్రమంలో తుంగభద్ర మత్స్య సహకార సంఘం అద్యక్షులు బెస్త శ్రీనివాసులు, నగర సంఘం నాయకులు చౌదరి శీను,ఏపి బెస్త కుల రాష్ట ప్రతినిది పిజి వెంకటేష్,సాయిబాబా,ఇందిరగాంది నగర్ లాయర్ శీను మత్స్య సహకార సంఘాల నాయకులు పాల్గోన్నారు.....

# 'గరుడ వేగ'కి సీక్వెల్ రావడం ఖాయమే!

రాజశేఖర్ ఆ మధ్య వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న సమయంలో 'గరుడ వేగ' వచ్చింది. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ విజయాన్ని సాధించింది. చాలా కాలం తరువాత మంచి లాభాలను తెచ్చిపెట్టిన సినిమాగా నిలిచింది. ఈ సినిమాలో రాజశేఖర్ మంచి ఫిట్ నెస్ తో




కనిపిస్తూ .. ఆయన ఎప్పుడూ యాంగ్రీ యంగ్ మేనే అనుకునేలా చేశారు. ఈ సినిమా హిట్ ఇచ్చిన ఎనర్జీతో రాజశేఖర్ మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్లారు. అయితే ఇంతవరకూ ఆయనకి ఆ స్థాయి హిట్ పడలేదు. ఈ నేపథ్యంలో తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ .. "వెంట వెంటనే పోలీస్ ఆఫీసర్ పాత్రలు చేస్తే ఆడియన్స్ బోర్ ఫీలవుతారని నేను అనుకోను. ఎందుకంటే కథలో .. పాత్రలో కొత్తదనం ఉంటే ఆడియన్స్ అలా అనుకోరు.అందువల్లనే నేను పోలీస్ ఆఫీసర్ గా చేసిన పాత్రలను ఆడియన్స్ బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇప్పటికీ పోలీస్ డిపార్టుమెంటువారు నన్ను తమలో ఒకడిగా భావించే మాట్లాడుతూ ఉంటారు. ఏ సినిమా చేస్తున్నా కథనే హీరోగా భావిస్తూ ఉంటాను. ఇంతకాలం పాటు నేను ఇండస్ట్రీలో ఉండటానికి కారణం ఇదే. ఇక చాలామంది 'కొరటాల – ఎన్టీఆర్ సినిమాలో విలన్ గా చేస్తున్నారట గదా?' అని అడుగుతున్నారు. అలా అనుకోవడం నాకు తెలిసి ఇక వాళ్లు వచ్చి నన్ను అడుగుతారేమోనని అనుకుంటూ ఉంటాను. గతంలో అలా ఎదురుచూసిన సందర్భాలు ఉన్నాయి.కానీ ఇంతవరకూ ఆ సినిమా నుంచి నన్ను ఎవరూ సంప్రదించలేదు. కొరటాలతో కలిసి నాకూ పనిచేయాలనే ఉంది. ఆయన అడిగితే .. నా పాత్ర నచ్చితే తప్పకుండా చేస్తాను. గతంలో మణిరత్నం సినిమాలో ఛాన్స్ వస్తే చేయలేకపోయాను. 'దళపతి'లో అరవింద్ స్వామి చేసిన పాత్ర నేను చేయవలసింది.ఇక శంకర్ దర్శకత్వంలో ఒక సినిమా చేసే ఛాన్స్ ఉంది. భవిష్యత్తులో మా కాంబినేషన్లో ఒక సినిమా తప్పకుండా ఉంటుంది. ఇంతవరకూ నేను నా సినిమాల్లో దేనికీ సీక్వెల్ చేయలేదు. కానీ 'గరుడ వేగ' సినిమాకి సీక్వెల్ చేయబోతున్నాం. ఈ ఏడాది చివరిలో ఈ సినిమా సీక్వెల్ సెట్స్ పైకి వెళుతుంది. ఆ లోగా మరో సినిమా చేయబోతున్నాను. ఈ ప్రాజెక్టు జూన్ 2వ వారం నుంచి సెట్స్ పైకి వెళుతుంది. అందుకు సంబంధించిన విషయాలను త్వరలో అధికారికంగా ప్రకటిస్తాము" అని చెప్పుకొచ్చారు.

# ఫస్ట్ సినిమాకే కోటి అందుకున్న బ్యూటీ?

సినిమా ప్రపంచంలో హీరోయిన్స్ గా నిలదొక్కుకోవడం అనేది చాలా కష్టమైన పని అని అందరికీ తెలిసిన విషయమే. ఎందుకంటే ఎప్పటికప్పుడు కొత్తగా నటీమణులు ఇండస్ట్రీలో అడుగు పెడుతూనే ఉంటారు. అందంతో డామినేట్ చేస్తూ మిగతా వారికి కూడా చాలా గట్టిగా పోటీని ఇవ్వాలంటే చాలా హార్డ్ వర్క్ చేయాలి. అందం విషయంలో అయితే ప్రేక్షకుల అభిరుచి కూడా ఎప్పటికప్పుడు మారుతూనే ఉంటుంది. అందుకే వారిని ప్రతి సినిమాలో కూడా అకట్టుకోవడం అనేది చాలా కష్టమైన పని.అయితే కొంతమందికి మొదట్లోనే ఊహించని విధంగా భారీ స్థాయిలో క్రేజ్ అందుకుంటారు. అయితే రీసెంట్ గా ఒక సినిమాలో హీరోయిన్ గా నటించిన గ్లామర్ బ్యూటీ మాత్రం మొదటి సినిమాకే ఒక కోటి రూపాయల పారితోషికం అందుకున్నట్లు తెలుస్తోంది.ఆ బ్యూటీ మరెవరో కాదు. మోస్ట్ ఫెమస్ మోడల్ మనుషి చిల్లర్.. మోడల్ గా ప్రత్యేకమైన గుర్తింపును అందుకున్న ఈ హర్యానా బ్యూటీ 2017 మిస్ ఇండియా పోటీల్లో కూడా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే.అయితే మోడల్ గా మంచి గుర్తింపును అందుకున్న మనుషి కి గత రెండేళ్ల నుంచి బాలీవుడ్ ఇండస్ట్రీ నుంచి చాలా ఆఫర్లు వచ్చాయి. కానీ ఈ బ్యూటీ మాత్రం కమర్షియల్ సినిమాలు చేయకుండా విభిన్నమైన సినిమాలు చేయాలి అని అడుగులు వేసింది. ఇక మొత్తానికి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలిమ్స్ లో అవకాశం దక్కింది. ఆ సంస్థలో అక్షయ్ కుమార్ నటించిన పృధ్విరాజ్ సినిమాల్లో మెయిన్ హీరోయిన్ గా సెలెక్ట్ అయింది.హిస్యరికల్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా భయం లేని భారత కింగ్ పృథ్వి రాజ్ చౌహన్ జీవిత ఆధారంగా తెరకెక్కింది. అయితే అతని భార్య గా సన్యోగిత అనే పాత్రలో మనుషి చిల్లర్ నటించింది. యశ్రాజ్ ఫిలిమ్స్ ఎంతోమంది నటీనటులు వెండితెరకు పరిచయం చేశారు.అయితే ఎవరికి కూడా మొదటి సినిమాకు కోటి రూపాయల పారితోషికం ఇచ్చింది లేదు. కానీ మనుషి చిల్లర్ సినిమాల్లోకి రాకముందే మోడల్ గా మంచి గుర్తింపు పొందింది. కాబట్టి ఆమెకు ఫస్ట్ సినిమాకు ఆ స్థాయిలో పారితోషకం ఇచ్చినట్లు సమాచారం.



# మెగాస్టార్ కి ఆ డైరెక్టర్ అంటే అంత నమ్మకం!

చిరంజీవితో ఎంతోమంది దర్శకులు పనిచేశారు. ఆయనకి సూపర్ హిట్లు ఇచ్చిన దర్శకులు ఉన్నారు .. ఫ్లాపులు ఇచ్చిన దర్శకులు ఉన్నారు. ఒక్కో దర్శకుడిది ఒక్కో స్టైల్. ఎవరికి వారు చిరంజీవిని కొత్తగా చూపించడానికి ప్రయత్నించారు. ఘన విజయాలను అందుకున్న ఆయన సినిమాల జాబితాలో తమ సినిమా ఉండాలని ముచ్చటపడ్డారు. చిరంజీవితో సినిమా చేసే అవకాశం వస్తే దర్శకుడిగా తాము ఒక మెట్టు ఎదిగినట్టు భావించినవారు ఉన్నారు. ఆయనతో సాన్నిహిత్యం పెరిగిన తరువాత వరుస సినిమాలు చేసినవారున్నారు.అలాంటి దర్శకుల జాబితాలో రవి రాజా పినిశెట్టి ఒకరుగా కనిపిస్తారు. ఆయన ఏ జోనర్ లో సినిమా చేస్తే ఆ జోనర్ లో ఆ సినిమా పెర్ఫెక్ట్ గా కూర్చుంటుంది. కథను ఎక్కడా కదిలించడానికి వీల్లేనంత పకడ్బందీగా ఆయన ఫ్రేమ్ చేసుకుంటారు.సినిమా అనేది అన్నివర్గాల ప్రేక్షకులు చూడాలి .. అప్పుడే అది హిట్ అవుతుందని భావించిన దర్శకులలో ఆయన ఒకరు. చిరంజీవితో ఆయన 7 సినిమాలు చేశారు. ఆ జాబితాలో జ్వాలా .. చక్రవర్తి .. యముడికి మొగుడు .. రాజా విక్రమార్క .. ఎస్పీ పరశురామ్ .. ప్రతిబంధ్ .. ఆజ్ కా గూండారాజ్ కనిపిస్తాయి.చక్రవర్తి .. రాజా విక్రమార్క .. ఎస్పీ పరశురామ్ తమిళం నుంచి తీసుకుని చేసిన రీమేకులు. ఈ మూడు సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడలేదు. ' జ్వాలా' హిట్ కాగా .. 'యముడికి మొగుడు' ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. వినోదభరితమైన అంశాలు పుష్కలంగా కలిగిన తెలుగు సినిమాల జాబితాలో 'యముడికి మొగుడు' ముందువరుసలో కనిపిస్తుంది. అంతగా ఆ సినిమాలో అన్నీ కుదిరాయి. చిరంజీవి కెరియర్లో చెప్పుకోదగిన సినిమాల జాబితాలో ఈ సినిమా చోటు సంపాదించుకోవడం విశేషం.ఇక తెలుగులో రాజశేఖర్ తో కోడి రామకృష్ణ చేసిన 'అంకుశం' సినిమా సంచలన విజయాన్ని సాధించింది. ఈ సినిమాను చిరంజీవితో 'ప్రతిబంధ్' పేరుతో రవిరాజా హిందీలోకి రీమేక్ చేయగా సూపర్ హిట్ అయింది. అదే విధంగా విజయబాపినీడు తెరకెక్కించిన 'గ్యాంగ్ లీడర్'ను హిందీలో 'ఆజ్ కా గూండా రాజ్' టైటిల్ తో హిందీలోకి రీమేక్ చేసిన రవిరాజా మరో హిట్ ను సొంతం చేసుకున్నారు.అప్పట్లో ఒక తెలుగు హీరో సినిమాలు బాలీవుడ్లో భారీ విజయాన్ని అందుకున్న దాఖలాలు తక్కువ. అలాంటిది బాలీవుడ్ లో తనకి ఎంట్రీతోనే హిట్స్ ఇచ్చిన రవిరాజా అంటే చిరంజీవికి ప్రత్యేకమైన అభిమానం అంటారు. ఇక ఇతర హీరోలతో రవిరాజా చేసిన సినిమాల్లో 'చంటి' .. 'బంగారు బుల్లోడు' .. 'పెదరాయుడు' సినిమాలు ఇండస్ట్రీ హిట్స్ గా కనిపిస్తాయి.

# ఒక్క ఓవర్‌లో 34 పరుగులు.. అయినా మొహంలో చిరాకే!



ఐర్లాండ్ స్టార్ బ్యాటర్ పాల్ స్టిర్లింగ్ టి20 క్రికెట్‌లో తాను ఎంత ప్రమాదకర ఆటగాడో మరోసారి రుచి చూపించాడు. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న టి20 బ్లాస్ట్ టోర్నమెంట్‌లో పాల్ స్టిర్లింగ్ 51 బంతుల్లోనే 119 పరుగులు చేశాడు. స్టిర్లింగ్ ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 10 సిక్సర్లు ఉన్నాయి. బర్మింగ్‌హమ్ బేర్స్, నార్త్ హాంట్స్ మధ్య మ్యాచ్‌లో ఇది చోటుచేసుకుంది. కాగా స్టిర్లింగ్ ఇన్నింగ్స్‌లో హైలైట్ అయింది మాత్రం ఒకే ఓవర్‌లో 34 పరుగులు బాదడం. ఒక్క ఓవర్‌లో అన్ని పరుగులు బాదినప్పటికి పాల్ స్టిర్లింగ్ మొహంలో నవ్వు కంటే చిరాకే ఎక్కువగా కనిపించింది.విషయంలోకి వెళితే.. జేమ్స్ సేల్స్ బౌలింగ్‌లో పాల్ స్టిర్లింగ్ వరుసగా 6,6,6,6,6,4 బాది మొత్తంగా 34 పరుగులు పిండుకున్నాడు. ఆ ఓవర్ మొత్తం జేమ్స్ సేల్స్ షార్ట్ బాల్స్ వేయగా.. తొలి ఐదు బంతులను సిక్సర్లుగా మలిచాడు. మరొక సిక్సర్ కొడితే ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా చరిత్ర సృష్టించే అవకాశం వచ్చేది. కానీ స్టిర్లింగ్ తృటిలో ఆ అవకాశాన్ని చేజార్చుకున్నాడు. జేమ్స్ సేల్స్ తన ఆరో బంతిని కూడా షార్ట్ బాల్ వేసినప్పటికి యాంగిల్ మారడం.. స్టిర్లింగ్ బ్యాట్ ఎడ్జ్‌ను తాకి డీప్ థర్డ్‌మన్ దిశగా బౌండరీ వెళ్లింది.దీంతో ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు కొట్టలేకపోయాననే బాధ పాల్ స్టిర్లింగ్ మొహంలో స్పష్టంగా కనిపించింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**